


# సూర్య

నేటి దినపత్రిక


www.suryaa.com

అన్నమయ్య

పేజీలు 8

గురువారం | 14 ఆగష్టు 2025


# గుప్పుమంటున్న గంజాయి




## జిల్లాలో ఇష్టారాజ్యంగా వాడకం

-ఇతర జిల్లాల నుంచి దిగుమతి,,,

-చిన్న పెద్ద తేడా లేకుండా బానిసలుగా మారుతున్న వైనం,,,

-కళాశాలలో టార్గెట్గా చేసుకొని సాగిస్తున్న దందా,,,

-రోజు రోజుకి తీవ్రమవుతున్న గంజాయి బాబులు ఆగడాలు,,,

-ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరుతున్న ప్రజలు,,,

గతంలో గంజాయి అంటే ఎక్కడో మారుమూల ప్రాంతాలలోనో, లేక కొందరు సన్యాసులు సాధువులు దగ్గర కనిపించేది. అయితే ప్రస్తుతం అనేక ప్రాంతాలలో గంజాయి మత్తులో యువత రెచ్చిపోతూ ఉండడం చూస్తుంటే చాక్లెట్లు అమ్మినట్లు గుట్టు చప్పుడు కాకుండా గంజాయి ప్యాకెట్లు అమ్మేస్తున్నారని ప్రజలు కోడైకొస్తున్నారు.

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** మత్తు వదలరా నిద్దుర మత్తు వదలరా అనే పాట ఎంత ఫేమస్ అయిందో ప్రస్తుతం యువత ఆ మత్తుకు చిత్తవుతుంటే ప్రజలు వారి ఆకతాయి చేష్టలకు బింబెలెత్తిపోతున్నారు. ముఖ్యంగా అన్నమయ్య జిల్లాలోని ప్రధాన పట్టణాలలో యువత రాత్రి వేళల్లో గంజాయి మత్తులో వీధుల్లో వీరంగం చేస్తుంటే బయటకు రావాలంటేనే మహిళలు జడుచుకునే పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికే జిల్లాలో జరుగుతున్న అనేక గొడవలకి ఈ గంజాయి బాబులే కారణం. గంజాయి మత్తులో ఏం చేస్తున్నారో అర్థం కాక ఎంతకైనా తెగించేలా వ్యవహరిస్తూ అనేకమంది యువత పక్కదారి పడుతున్నారు. అయితే సమాజం ఎలా పోయినా పర్లేదు మనకు ఆదాయమే ముఖ్యమని కొంతమంది బడా బాబుల వ్యవహరించే వారే ఈ దందా కొనసాగిస్తూ ఇతర జిల్లాల నుండి, ఇతర రాష్ట్రాల నుండి గంజాయితోపాటు ఇతర మత్తు పదార్థాలను జిల్లాలోకి దిగుమతి చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మరి యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న ఇలాంటి గంజాయి కేటుగాళ్లకు అధికారులే అడ్డుకట్ట వేయాల్సిన పరిస్థితి ఉందని పలువురు తెలియజేస్తున్నారు.

**మత్తులో గ్యాంగ్ వార్‌లు**

గంజాయి మత్తులో బ్యాచులుగా ఏర్పడి గ్యాంగ్ వార్లను సృష్టిస్తూ ప్రజలను కొంతమంది భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ముఖ్యంగా రాయచోటి, రాజంపేట, మదనపల్లి, రైల్వే కోడూరు ప్రాంతాలలో అయితే ఈ వ్యవహారం జోరుగా కొనసాగుతుందని పలువురు తెలియజేస్తున్నారు. ఇప్పటికే ఇలాంటి మత్తులో అనేక అఘాయిత్యాలకు పాల్పడడం, హత్యలు చేసేందుకు కూడా గంజాయి బానిస యువత తెగిస్తుండడంతో భవిష్యత్తులో ఈ మత్తును రూపుమాపకపోతే ఎన్నో దారుణాలు జరిగే అవకాశం ఉందని పలువురు హెచ్చరిస్తున్నారు.

**ఎక్కడి నుండి సరఫరా,,,**

గంజాయి అనేది ఎక్కువగా అరకు విశాఖపట్నంతో మిగతా 2లో


శ్రీ వినాయక కన్‌స్ట్రక్షన్

ప్రొ॥ బాలక్రిష్ణారెడ్డి (బాబురెడ్డి)



మీరు ఇచ్చిన ప్లాన్ ప్రకారం ఇల్లు, కాంప్లెక్స్‌లు

నిర్ణీత సమయంలో నిర్మించ ఇవ్వబడును.

కలెక్టర్ ఆఫీసు దగ్గర, రాయచోటి, అన్నమయ్య జిల్లా.

GST : 37CSNPK7087C1Z8

Cell : 8106725666, 9666383112


## దేవపట్ల సహకార బ్యాంక్ చైర్మన్‌గా మల్లూరు బాధ్యతలు స్వీకరణ

**సంబేపల్లి, మేజర్ న్యూస్:** దేవపట్ల సహకార బ్యాంక్ చైర్మన్‌గా దుద్యాల గ్రామం మల్లూరు కోటేశ్వర్ రెడ్డి బుధవారం నూతనంగా బాధ్యతలు చేపట్టారుకమిటీ మెంబర్లుగాఎస్. సోమ వరం గ్రామానికిచెందిన రాళ్లపల్లి వేణుగోపాల్ నాయుడు గురిగింజకుంట గ్రామానికి చెందిన గురిగింజ కుంట కృష్ణమనాయుడు బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండి సహకార బ్యాంకు ద్వారా రుణాలను కల్పిస్తామన్నారు. అనంతరం బాధ్యతలు స్వీకరించిన వీరిని రైతులు నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నూరు ఎకరాల రంగారెడ్డి, టిడిపి యువగలం మండిపల్లి సిద్ధారెడ్డి, ఆలం సాబ్, జయరాం అఖండ నాయక్, ఆవుల శేఖర్ రెడ్డి, సంబేపల్లి సింగిల్ విండో అధ్యక్షుడుమోట కట్ల శివ ప్రసాద్ రెడ్డి, భయ్యా రెడ్డి,సాంబశివరెడ్డి ,ఎద్దుల చిన్నప్ప , సొసైటీ కార్యదర్శి ఆన్సర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




బొప్పాయి ధర తగ్గిపోయిందంటూ వస్తున్న

## తప్పుడు వార్తలను రైతులెవరు నమ్మవద్దు

**-బొప్పాయిని కిలో 9 లేదా 10 రూపాయలకు కొనడానికి సిద్ధంగా ఉన్న వ్యాపారస్తులు**

**-రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్‌ఎస్ భావన**



**రాజంపేట/రైల్వే కోడూరు, మేజర్ న్యూస్:** బొప్పాయి ధర తగ్గిపోయిందంటూ ప్రచారంలో ఉన్న తప్పుడు వార్తలను లేదా సమాచారాన్ని రైతులెవరు నమ్మవద్దని, బొప్పాయిని కిలో 9 లేదా 10 రూపాయలకు కొనడానికి వ్యాపారస్తులు సిద్ధంగా ఉన్నారని, రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజం పేట సబ్ కలెక్టర్ మాట్లాడుతూ బొ ప్పాయి ధర కిలో 07 రూపాయలకు తగ్గిపోయిందంటూ కొంతమంది దళా రులు ఇచ్చే తప్పుడు ఫిర్యాదులు వార్తా పత్రికలు లేదా సామాజిక మాధ్య మాలలో రావడం వల్ల రైతులు నష్టపోతున్నారని, ఇటువంటి తప్పుడు సమాచారాలను నమ్మవద్దని రైతులకు సూచించారు. ఇటువంటి తప్పుడు ఫిర్యాదులు రైతులు కాకుండా దళారులు లేదా ఇతరులు ఇవ్వడం వల్ల బొప్పాయిని తక్కువ ధరకు రైతుల దగ్గర నుండి కొనే విధంగా ట్రేడర్లు అవకాశాన్ని సృష్టించుకుంటున్నారన్నారు. మంగళవారం సబ్ కలెక్టర్ కు మరియు రైల్వేకోడూరు తాహసిల్దార్ కు రైతుల దగ్గర నుండి బొప్పాయిని తక్కువ ధరకు కొంటున్నారంటూ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సబ్ కలెక్టర్ విచారణ చేపట్టగా ఆ ఫిర్యాదులో నిజం లేదని తేలిందని ఇటువంటి తప్పు డు ఫిర్యాదులు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సబ్ కలెక్టర్ పేర్కొన్నారు. బొప్పా యి రైతులు తమ దగ్గర నుండి 09 రూపాయల కంటే తక్కువ ధరకు కొంటున్న ట్రేడర్ల పై ఫిర్యాదు ఇచ్చేందుకు నేరు గా సబ్ కలెక్టర్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నెంబర్లకు మిగతా 2లో



# నేడు తంబళ్లపల్లె మాజీ ఎమ్మెల్యే రాక

- పీపి నాగార్జున కుటుంబ సభ్యులకు పరామర్శ
- టిడిపి పెద్దమండ్యం మండల అధ్యక్షుడు జిట్టా వెంకటరమణ వెల్లడి



**పెద్దమండ్యం,మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ నేడు అనగా (గురువారం) పెద్దమండ్యం మండలంలో పర్యటించనున్నట్లు టిడిపి మండల అధ్యక్షుడు జిట్టా వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ నేటి మధ్యాహ్నం 1 గంటకు శంకర్ యాదవ్ రాజకీయ వ్యక్తిగత సహాయకులు నాగార్జున తండ్రి తిమ్మయ్య ఈనెల 4వ తేదీ మృతి చెందాడని,వారి కుటుంబాన్ని పరామర్శించడానికి పెద్దమండ్యం మండలం,వడ్డిపల్లికి విచ్చేయుచున్నారన్నారు. అదేవిధంగా మదనపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి గురువారం మధ్యాహ్నం 12 గంటలకు చేరుకుంటారన్నారు.కావున ఆరు మండల తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు పాల్గొని జి.శంకర్ పర్యటనను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పించా డ్యాంకు దిగువున ఉన్న ప్రజలు

# అప్రమత్తంగా ఉండాలి

- ఏఈ నాగేందర్ నాయక్ ఎస్ఐ శ్రీనివాసులు



సుండుపల్లి మండలం ముడంపాడు గ్రామపంచాయతీలో వున్నా పించ డ్యాము చుట్టుపక్కల గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇరిగేషన్ ఏఈ నాగేంద్ర నాయక్ ఎస్సై ముత్యాల శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ పించా డ్యాం కు ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షం కారణంగా ప్రాజెక్టులోకి అధికంగా నీరు వచ్చి చేరుతుందని ఏ సమయంలోనైనా డ్యామ్ నుండి దిగువకు గేట్లెత్తే అవకాశం ఉందని కావున దిగువ ప్రాంతంలో ఉండే ముడంపాడు పేట, నగిరి,కురవపల్లి, తోగురుపల్లి, కమ్మతం వారి పల్లి,పెద్దినేని కాలవ హరిజనవాడ, రాగి మాను బిడికి,చిన్నబిడికి, పెద్ద బిడికి, రాచపల్లి రాయవరం రెడ్డి వారి పల్లి,బాలాజీ బిడికి,మిట్టబిడికి కి పల్లెలలోని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదంలో ప్రైవేటు ఉపాధ్యాయుడు మృతి

**రైల్వేకోడూరు రూరల్ మేజర్న్యూస్ :** రైల్వే కోడూరు మండలం మాధవరం పోడు గ్రామ పంచాయతీ ప్రధాన జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన ప్రైవేట్ ఉపాధ్యాయుడు రామచంద్రరాజుమృతిచెందారు.కోడూరు నుంచి ఆటోలో గ్రామానికి చేరుకుని పక్కనేఉన్నఅంగట్లో సరుకులు తీసుకుని వెళుతుండగా రాజంపేట నుంచితిరుపతి వైపు వెళ్తున్న కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడని స్థానికులు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిగా తోపు కృష్ణప్ప



**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** సిపిఐ అన్నమయ్య జిల్లా సహాయ కార్య దర్శిగా తోపు కృష్ణప్ప ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మదనపల్లెలో ఈ నెల 10,11,12 తేదీలలో జిల్లా రెండవ మహాసభలు జరుగగా అందులో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మదనపల్లెకు చెందిన తోపు కృష్ణప్ప 1993 విద్యార్థి సంఘ నాయకుడిగా ఏఐఎస్ఎఫ్ లో తన ప్రస్థానాన్ని మొదలు పెట్టారు.20 ఏళ్ల పాటు మదనపల్లె సిపిఐ నియోజకవర్గ కార్యదర్శిగా పనిచేసి,ఉమ్మడి చిత్తూరు జిల్లాలో జిల్లా కార్యవర్గ సభ్యులుగా,పార్టీ రాష్ట్ర సమితి సభ్యులుగా,ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు.తన 30 ఏళ్ల ఉద్యమ పోరాటాలను గుర్తించిన అధినాయకత్వం తనను జిల్లా సహాయ కార్యదర్శిగా నియమించడం సంతోషంగా ఉందని కృష్ణప్ప తెలిపారు.భవిష్యత్తులో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను,కార్మిక వ్యతిరేక విధానాలను,రైతాంగ యువజన విద్యార్థి వ్యతిరేక విధానాలపై ప్రజల పక్షాన రాజీలేని పోరాటాలు చేస్తానన్నారు.విద్యుత్తు భారాలు తగ్గించి,స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకునేలా ప్రజలతో కలిసి ఉద్యమాలను తీవ్రతరం చేస్తామన్నారు.కృష్ణప్ప ఎన్నిక పట్ల పార్టీ శ్రేణులు,పట్టణ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.

## గుప్పుమంటున్న గంజాయి,,,

(మొదటి పేజీ తరువాయి)పాటు తమిళనాడుకు ఆనుకొని ఉన్న జిల్లాలలో నుండి అన్నమయ్య జిల్లాకు వస్తుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే మారుమూల ప్రాంతాలలో ఈ గంజాయి పండించేందుకు అనుకూలంగా ఉంటాయని, ప్రస్తుతం అక్కడి నుండి ఇక్కడికి రవాణా చేయడం చాలా సులువు అవడంతో నేరుగా దుకాణాలలోనే ఉంచి గంజాయి పొట్లాలను ప్రజలకు చేరుస్తున్నారనీ, అందుకే చాలామంది గంజాయి సులువుగా దొరుకుతుండడంతో అందుకు బానిసై జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మాయ చేస్తున్న గంజాయి గాళ్లు**

గంజాయి వ్యాపారం చేసే వ్యక్తులు సమాజంలో పెద్ద మనుషుల్లా చలామణి అవుతూ అధికారుల కళ్ళు కప్పి బాగానే వ్యాపారాల కొనసాగిస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా ఇంజనీరింగ్ కళాశాలలో, మార్కెట్ ప్రాంతాలు, దాబాలు, హైవేలికి ఆనుకొని ఉన్న దుకాణాలలో పెద్ద ఎత్తున గంజాయి లభిస్తుండడంతో అనేక మంది కిక్కు కోసం గంజాయి వినియోగిస్తూ ఆ మత్తులో అఘాయిత్యాలకు పాల్పడుతూ దౌర్జన్యాలకు దిగుతున్నారు. గతంలో గంజాయి పై అధికారులు చర్యలు తీసుకున్న అధికారులు కళ్ళు కప్పి తిరిగి జిల్లాలో ఆ యాపారం జోరుగా కొనసాగుతుందని విమర్శలు వస్తున్నాయి. మరి చూడాలి అధికారులు గంజాయి పై తీసుకునే చర్యలతో చాలా మంది భవిష్యత్తు బాగుపడే అవకాశం ఉంది.

# ముద్దాయికి పది సంవత్సరాల జైలు

నందలూరు మేజర్ న్యూస్: రాజంపేట సబ్ డివిజనల్ నందలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నందలూరు పంచాయతీలో గల బ్రాహ్మణ విడికి చెందిన పామూరి సాయి వర్ధన్(25) తండ్రి వెంకటేశ్వర్లు అను అత్యుత్తమ భార్య పామూరి లక్ష్మి ప్రసన్న (22)ను అదనపు కట్నంకోసం వేధించడం తో భర్త వేదింపులు తాళలేక 2023 ఏప్రిల్ 29 వ తేదీ మధ్యాహ్నం లక్ష్మి ప్రసన్న తన చున్నీతో ఉరి వేసుకుని మరణించినట్లు మృతురాలి తండ్రి పిర్యాదు మేరకు నందలూరు ఎస్ఐ జె.వి. సుబ్బరాయుడు కేసు నమోదు చేయడం జరిగింది. అప్పటి రాజంపేట డి ఎస్ పి శివ భాస్కర్ రెడ్డి మరియు చైతన్య లు సాక్షులను విచారించి, సాక్ష్యాధారాలను సేకరించి దర్యాప్తుచేసి సమగ్రనివేదిక కోర్టుకు సమర్పించారు. అన్ని కోణాల్లో విచారణ చేసిని మూడవ ఎ.డి.జె కోర్టు జిల్లా అడిషనల్ న్యాయమూర్తి యస్. ప్రవీణ్ కుమార్ పై తెలిపిన ముద్దాయికి 10 సంవత్సరాలు జైలు శిక్ష విధిస్తూ బుధవారం తీర్పు వెలువరించారు.



# రాయచోటిలో క్విట్-కార్పొరేట్ నిరసన ర్యాలీ

- హాజరైన కిసాన్ కాంగ్రెస్ నాయకులు కామన ప్రభాకర్ రావు,సింగం రామకృష్ణా రెడ్డి





**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం క్విట్-కార్పొరేట్ నిరసన ర్యాలీ నిర్వహించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ర్యాలీని జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగం రామకృష్ణా రెడ్డి,ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కిసాన్ అధ్యక్షుడు కామన ప్రభాకర్ రావు,అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజుల భాస్కర్ ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా కిసాన్ కాంగ్రెస్ నాయకులు సింగం రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి వ్యవసాయ మార్కెట్ చట్టాలలో చేసిన మార్పులు దేశీయ,విదేశీ కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాలకు అనుకూలంగా ఉన్నాయని విమర్శించారు.పంటలకు మద్దతు ధరల విధానం తొలగించడమే కాకుండా ప్రభుత్వ ఏజెన్సీలు కొనుగోలు చేయడం మానేయడం వల్ల రైతులు నష్టపోతున్నారన్నారు.అదేవిధంగా ధరల స్థిరీకరణ నిధిని రద్దు చేయడం,ఎరువులు-పరికరాల సబ్సిడీల కోత,పది సంవత్సరాలు దాటిన ట్రాక్టర్లపై నిషేధం,ఎఫ్‌సీఐ మరియు ఇతర గోదాములను ప్రైవేట్ కంపెనీలకు అప్పగించడం వంటి నిర్ణయాలు రైతాంగానికి తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని తెలిపారు.అంతర్జాతీయ వాణిజ్య ఒత్తిళ్ల కారణంగా ఎగుమతి పంటలు మిర్చి,పొగాకు,మామిడి పల్ప్,పప్పుధాన్యాలు,రొయ్యల ధరలు పడిపోయాయని,దిగుమతుల వల్ల పాడి, కోళ్ళ ఉత్పత్తులు కూడా నష్టపోతున్నాయని వివరించారు.ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ విరమించాలి,సి2 ం 50 ప్రకారం పంటల మద్దతు ధరల చట్టం చేయాలి,రైతులు,కౌలు రైతులు,వ్యవసాయ కార్మికుల రుణాలు రద్దు చేయాలి,పది సంవత్సరాలు దాటిన ట్రాక్టర్లపై నిషేధం ఎత్తివేయాలి,కార్పొరేట్ కంపెనీలకు భూములు ఇవ్వరాదు,ప్రీ-పెయిడ్ స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి,వెనుకబడిన ప్రాంతాల్లో సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పూర్తి చేయాలి,నెల్లూరు,ప్రకాశం జిల్లాల ఇనప గనులను విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేటాయింపు తదితర డిమాండ్లను పరిష్కరించాలన్నారు.కేంద్ర ప్రభుత్వ వైఖరిని మార్చే వరకు రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి ర్యాలీలు, నిరసనలు కొనసాగుతాయని నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చెన్నక్రిష్ణ,రాయచోటి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బాబా సర్దార్,పరదేశి,రామకృష్ణ,మంగు నాయక్,వెంకటరమణ,ఇమ్రాన్,అజ్మత్,జాబీరున్,ఆయేషా తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు వార్తలను రైతులెవరు నమ్మవద్దు

(మొదటి పేజీ తరువాయి)(9573990331, 9030315951) కానీ కార్యాలయంలో గాని ఫిర్యాదులు ఇవ్వవచ్చన్నారు. రైతులు తమ ఫిర్యాదు నమోదు చేసేటప్పుడు ట్రేడర్ వివరాలు (ట్రేడర్ పేరు, ధర, వాహనం నెంబరు) మరియు తమ వివరాలను (రైతు పేరు, గ్రామం పేరు, సర్వే నెంబరు) తప్పనిసరిగా తెలియపరచాలని ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ సూచించారు.

# సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎస్.మనోహర్ రెడ్డి

- జిల్లా నూతన కమిటీలో తంబళ్లపల్లె నియోజకవర్గానికి ప్రాధాన్యత



**బి.కొత్తకోట,మేజర్న్యూస్:** ఆగష్ట్ నెల 10, 11, 12 తేదీలలో మదనపల్లె పట్టణం నందు జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అన్నమయ్య జిల్లా రెండవ మహాసభలు దిగ్విజయంగా జరిగాయని, మంగళవారం జిల్లా సమితికి జరిగిన నూతన కమిటీ ఎన్నికల్లో తంబళ్లపల్లె నియోజకవర్గ పార్టీకి ఎక్కువ ప్రాధాన్యత కల్పించారని జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎస్.మనోహర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం జరిగిన ప్రతినిధుల మహాసభలో జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎస్.మనోహర్ రెడ్డి అలాగే జిల్లా కౌన్సిల్ సభ్యులుగా బి.కొత్తకోట మండల కార్యదర్శి జి.రఘునాథ్,పట్టణ కార్యదర్శి ఎం.అష్రఫ్ అలీ,ములకలచెరువు మండల కార్యదర్శి కె.అంజనప్ప,మండల సహాయ కార్య దర్శి ఎస్.నిజాముద్దీన్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారన్నారు.అలాగే నియోజక వర్గంలో నెలకొని ఉన్న అనేక సమస్యలపై మహాసభలో తీర్మానాలు చేసి పోరాట రూపకల్పన చేయడం జరిగిందన్నారు.త్వరలోనే సమస్యల పోరాటాలకు శ్రీకారం చుడతామని ఆయన అన్నారు.

# మదనపల్లెలో అట్టహాసంగా పుష్కల్ ఆగ్రోటెక్ లిమిటెడ్ ప్రారంభం

– హాజరైన శివశక్తి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ సీఈవో నరసింహారావు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్** : రైతుల వద్దకే ఉచితంగా నాణ్యమైన ఎరువులు,క్రిమిసంహారక పురుగుల మందులు సరఫరా చేస్తామని పుష్కల ఆగ్రోటిక్ లిమిటెడ్ సీఈవో కే.నరసింహరావు తెలిపారు.శివశక్తి గ్రూప్ అఫ్ కంపెనీలలో ఒకటైన పుష్కల ఆగ్రోటెక్ లిమిటెడ్ రిటైల్ అవుట్ లెట్ ను అన్నమయ్య జిల్లా మదనపల్లి పట్టణం,నిమ్మనపల్లి సర్కిల్లో ఎంతో ఘనంగా ప్రారంభించారు.శివశక్తి గ్రూప్ అఫ్ కంపెనీస్ గత 29 సంవత్సరాలుగా నాణ్యమైన సేంద్రియ,జీవన ఎరువులు,ఆగ్రో కెమికల్స్ లాంటి అద్భుతమైన ఉత్పత్తులను రైతులకు అందిస్తూ,రైతుల యొక్క పురోగతి,ఆర్థిక అభివృద్ధికి ఎంతో కృషి చేస్తూ రైతన్నల మన్నలను పొందుతున్న ఏకైక సంస్థ మా శివశక్తి గ్రూప్ అన్నారు.రాయలసీమలో ఏడు పుష్కల్ అవుట్ లెట్ ను ప్రారంభించినట్లు తెలిపారు.ఇటీవల ఆదోని, ఎమ్మిగనూరు,పులివెందుల,ఆళ్లగడ్డలో ప్రారంభించినట్లు పేర్కొన్నారు.ఇప్పుడు మదనపల్లి పట్టణంలో పుష్కల్ ఆగ్రోటెక్ లిమిటెడ్ రిటైల్ అవుట్ లెట్ ను ప్రారంభించినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాల్లో తమ కంపెనీ ఉత్పత్తులు జరుగుతున్నట్లు చెప్పారు.ముఖ్యంగా మధ్యప్రదేశ్,చత్తీస్ ఘడ్ రాష్ట్రాల్లో తమ కంపెనీ రైతులకు కావాల్సిన అన్ని ఎరువులు,మందులు అందజేయడం జరిగిందన్నారు.త్వరలోనే పశ్చిమబెంగాల్, రాజస్థాన్, హర్యానా రాష్ట్రాల్లో తమ కంపెనీని ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు.మదనపల్లి ప్రాంత రైతులకు నూతన వ్యవసాయంపై ఎంతో శ్రద్ధ ఉందని,కొత్త ప్రయోగాలకు ఇక్కడి రైతులు ముందు ఉంటారని తెలియజేశారు.ఈ ప్రాంత రైతులు చాల అభ్యుదయంగా,నూతన టెక్నాలజీ అవలంభించుటలో ముందు ఉంటారని పేర్కొన్నారు.ఈ పరిసరాల గ్రామాలలో హార్టికల్చర్,అగ్రికల్చర్ బాగా అభివృద్ధి ఉందని,అలాగే మా సంస్థ కూడా నూతన టెక్నాలజీ,నాణ్యమైన నూతన వ్యవసాయం ఉత్పత్తులను రైతులకు అందిస్తానమని శివశక్తి గ్రూప్ అఫ్ కంపెనీస్ సిఈఓ కే.నరసింహ రావు తెలియజేశారు.మా పుష్కల్ ఆగ్రోటెక్ లిమిటెడ్ రిటైల్ అవుట్ లెట్ నందు నాణ్యమైన ఉత్పత్తులతో పాటు రైతులకు కావలసిన ఆగ్రో కెమికల్స్, సేంద్రియ,జీవన ఎరువులు అందించటమే కాకుండా రైతులకు కావలసిన పంటల విషయాలను, పంటలను ఆశించే చీడపీడలను అరికట్టుటకు కావలసిన విషయాలను తెలియజేయడం జరుగుతుందన్నారు.మా అవుట్ లెట్ నందు ఆఫీసర్స్ రైతుల పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి తగు నివారణ చర్యలను తెలుపుటకు గాను ఫీల్డ్ ఆఫీసుర్లును రైతులకు అందుబాటులో ఉంచుతామని పుష్కల్ అగ్రిటెక్ లిమిటెడ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ స్టోర్ రవీంద్ర శెట్టి తెలిపారు.అలాగే మా శివశక్తి గ్రూప్ అఫ్ కంపెనీస్ నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పుష్కల్ ఆగ్రోటెక్ లిమిటెడ్ 10 వ రిటైల్ అవుట్ లెట్ ను మదనపల్లిలో ఏర్పాటు చేయుట ఎంత సంతోషంగా ఉందని డిప్యూటీ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ తెలిపారు.అలాగే మా పుష్కల్ అగ్రిటెక్ సిబ్బంది రైతులకు అందుబాటులోఉండి,రైతులపంటలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తారని తెలిపారు.ఈ పుష్కల్ ఆగ్రోటెక్ లిమిటెడ్ రిటైల్ అవుట్ లెట్ ప్రారంభోత్సవకార్యక్రమంలోరాజంపేట పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్, మదనపల్లి స్టోర్ మేనేజర్ రాజశేఖర్ రెడ్డిమేనేజర్ శ్రీ కృష్ణమూర్తి,కృష్ణ,ధనుంజయ,బాలాజీ,అకౌంట్స్ వెంకటరావు,కంపెనీ సిబంది,రైతులు పాల్గొని కార్యక్రమాన్ని వియజయవంతం చేశారు.



# వెలుగు సంస్థలో ఆశ్రయం పొందుతున్న వృద్ధురాలి మృతి



**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :** పట్టణంలోని అమ్మచెరువుమిట్ట నందు వెలుగు వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న ఓ వృద్ధ మహిళ బుధవారం బ్రెయిన్ స్ట్రోకుతో మరణించింది.సదరు మహిళా వృద్ధురాలి మృతదేహాన్ని వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు.ఈ సందర్భంగా ఉదయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ మా వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుచున్న షేక్ షకినా బీ (75) అనే వృద్ధురాలు తెల్లవారుజమున 2:30 గంటలకు బ్రెయిన్ స్ట్రోకుతో తుది శ్వాస విడిచిందన్నారు.ఆమె మృతదేహానికి వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి పూలమాలలు వేసినివాళులుఅర్పించారు.షేక్ షకినాబీ బంధికులు మదనపల్లి పట్టణం వైఎస్సార్కాలనీలోనివాసమున్నారు.తుదిశ్వాసవిడవగానేఈమె కుటుంబ సభ్యులకు సమాచారంఅందించడంజరిగింది.తరువాతవారుకుమారుడు ఇమాంకి వెలుగుసెక్రటరీయం.ఉదయ్మోహన్రెడ్డి,వెలుగుకన్వీనర్ భాగ్యలక్ష్మి వృద్ధురాలి మృతదేహాన్నిఅప్పగించడంజరిగింది.చివరిగావెలుగు వృద్ధాశ్రమం లోని సోషల్ వర్కర్ యం.గీత,వృద్దులు,సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

– సీఐ అనిల్ కుమార్




**కలికిరి మేజర్ న్యూస్:** సైబర్ నేరాల పట్ల విద్యార్థిని విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని కలికిరి అప్ గ్రేడ్ సీఐ అనిల్ కుమార్ తెలిపారు. బుధవారం పట్టణంలోని శ్రీనివాస జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాలు, డ్రగ్స్ పైన విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకి దేశంలో టెక్నాలజీ పెరుగుతుండడంతో వాటితో పాటే సైబర్ నేరాలు కూడా ఎక్కువగా పెరుగుతున్నాయని, అపరిచిత వ్యక్తులు ఫోన్లు చేయడం ద్వారా, మనీ లోన్ యాప్ ల ద్వారా సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని, అలాగే కొంతమంది యువతను దృష్టిలో పెట్టుకొని మత్తు పదార్థాలు, డ్రగ్స్ వంటివి అలవాటు చేసి వేల కోట్ల రూపాయలు వెచ్చించి భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని, డ్రగ్స్ కు వ్యతిరేకంగా వ్యతిరే విద్యార్థులు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ రెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ బాబుని కలిసిన బీవైఎస్ పునీత్

– మదనపల్లి ఇండస్ట్రియల్ అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని వినతి



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణం,ఇండస్ట్రియల్ అక్రమ కట్టడాలు బీటీ కళాశాల అర్హత లేని అధ్యాపకులపై వెంటనే చర్యలు తీసుకోవాలనిమంత్రి నారా లోకేష్ బాబుకి బహుజన యువసేన (బీవైఎస్) అధ్యక్షుడు పునీత్ విజ్ఞప్తి చేశారు.బుధవారం విజయవాడలోని టిడిపి కేంద్ర కార్యాలయం నందు విద్యాశాఖ మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబుని కలిసి మదనపల్లి ఇండస్ట్రియల్ ఎస్టేట్లో చేపడుతున్న అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్ ఫిర్యాదు చేయడం జరిగింది.ఇండస్ట్రియల్ ఎస్టేట్ అక్రమాలపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా సంబంధిత అధికారులు అవినీతికి అలవాటు పడి చర్యలు తీసుకోవడం లేదని,అలాగే బీటీ కళాశాల నందు గతంలో ఉన్న కరస్పాండెంట్ అవినీతికి పాల్పడి అర్హత లేని అధ్యాపకులను నియమించడంపై ఎన్నోసార్లు ఉన్నతాధికారులకు,సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు.కావున ఈ రెండు సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలనిపునీత్మంత్రిని కోరగా మంత్రి సానుకూలంగాస్పందించివెంటనేసంబంధిత అధికారులకు సిఫార్సు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బహుజన యువసేన నాయకులు జిలాని,శ్రీనాథ్,జీవి రమణ పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

– నియోజకవర్గపు కార్యదర్శి ఎస్.మనోహర్ రెడ్డి పిలుపు



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** ప్రజా పోరాటాల రథసారథి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర 28వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ తంబళ్లపల్లె నియోజకవర్గపు కార్యదర్శి ఎస్.మనోహర్ రెడ్డి ప్రజానీకానికి పిలుపునిచ్చారు.బుధవారం స్థానిక పీటీఎం రోడ్డు నందు మహాసభలకు సంబంధించిన ప్రచార గోడప్రతులను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్.మనోహర్ రెడ్డి,సిపిఐ బి.కొత్తకోట మండల కార్యదర్శి జి.రఘునాథ్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 1925 డిసెంబర్ 26న కాన్పూరులో ఆవిర్భవించి 2025 డిసెంబర్ 26 నాటికి నూరు సంవత్సరాలు పూర్తి చేసుకుని శతజయంతి ఉత్సవాలు నిర్వహించుకోబోతున్నదని కొనియాడారు.నాటి నుండి నేటి వరకూ దేశ సమైక్యత,సమగ్రత కోసం సమరశీల పోరాటాలు చేస్తూనే ఉన్నదని,దేశ స్వాతంత్ర్యం కోసం మీరట్, పెషావర్ కుట్ర కేసులు,నిర్బంధాలను,నిషేధాలను,అరెస్టులు,జైళ్లు,తుపాకీ తూటాలను, ఉరికంబాలను లెక్కచేయకుండా ఇటు జనంలోనూ అటు జైళ్ల లోను పోరాటాలు చేసి సామ్రాజ్యవాద బ్రిటిష్ పాలకుల నుండి దేశాన్ని విముక్తి చేయడంలో అగ్రభాగాన నిలిచిందన్నారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలు,ప్రజా సమస్యలు పూర్తిగా పక్కకు నెట్టి తినే తిండిపైన,కట్టుకునే బట్టపైన,ఆంక్షలు విధించి కులం పేరుతో,మతం పేరుతో,భావం పేరుతో,భాష పేరుతో,దేవుని పేరుతో,దేశభక్తి పేరుతో ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టి తద్వారా రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నదని ఆవేదన చెందారు.విభజన హామీలైన రాష్ట్రానికి ప్రత్యేక హెూదా,వెనుకబడిన రాయలసీమ ఉత్తరాంధ్రలకు ప్రత్యేక ప్యాకేజీ,జాతీయ హెూదా కలిగిన పోలవరం ప్రాజెక్టుకు పూర్తిగా నిధులు,రాష్ట్ర రాజధాని నిర్మాణ బాధ్యత,కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు,ఆర్థిక లోటు భర్తీ, విద్యా, వైద్య సంస్థల ఏర్పాటులో తీవ్రమైన నిర్లక్ష్యం చూపుతున్నదని ఆవేదన చెందారు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ కూటమి డబల్ ఇంజన్ సర్కార్ అని చెప్పుకుంటున్న ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పిన సూపర్ సిక్స్ పథకాలైన పట్టణాల్లో పేదలకు రెండు సెంట్లు స్థలం,గ్రామాల్లోని పేదలకు మూడు సెంట్లు,ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల ఆర్థిక సాయం పథకాన్ని పూర్తిగా పక్కన పెట్టిందని,మహిళలకు ఉచిత బస్సు,రైతులకు అన్నదాత సుఖీభవ అమలులో వాయిదాల పర్వం కొనసాగుతోందన్నారు.ఫీజు రియం బర్స్ మెంట్,స్కాలర్ షిప్ లపై ప్రభుత్వంపై నమ్మకం సడలి పోయి విద్యా ర్థులపై ఒత్తిడి పెరిగిందని,నిరుద్యోగ భృతి నీరుగారిపోయి నోటిఫికేషన్లపై ఆశలు ఆవిరైపోయిపోయాయని,ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ అటకెక్కించబడిందన్నారు. ఆగస్టు 20 వతేదీ నుండి 25 వరకూ ప్రకాశం జిల్లా ఒంగోలు నగరంలో రాష్ట్ర 28వ మహాసభలు జరుగుతున్నా యని,23వ తేదీన జరిగే ప్రదర్శన,బహిరంగ సభలకుజాతీయ,రాష్ట్రనాయకులుపాల్గొంటున్నారని,ఈమహాసభలకు తంబళ్లపల్లె నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో కష్టజీవులు,ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి యం.అష్రఫ్అల్లీ,ఏఐటియుసి మండల అధ్యక్షులు యస్.తంబయ్య శెట్టి,పార్టీ కార్యకర్తలు హబీబ్,షఫీ,బావాజాన్,షాకీర్,చాంద్ బాషా,మస్తాన్, గంగులప్ప రెడ్డప్ప,రామచంద్ర,గణేష్,రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# 41వసారి రక్తదానం చేసిన యంగ్ ఇండియా ఫౌండేషన్ సభ్యుడు



**బి.కొత్తకోట,మేజర్న్యూస్:** దచిత్తూరులో నివాసముంటున్న యంగ్ఇండియా సేవా ఫౌండేషన్ సభ్యులు బి.మొగిలి (ఎన్.సీ.సీ) 41వ సారి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నాడు.బుధవారం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ గర్భిణీకి రక్తం అవసరం కాగా మొగిలి రక్తదానం చేసి ప్రాణదాతగా మారాడు.ఈ సందర్భంగా యంగ్ ఇండియా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు తగాది రాజశేఖర్ మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలను విస్తృతం చేయడం జరిగిందన్నారు. అన్ని రకాల సేవా కార్యక్రమాలలో తమ సంస్థ ముందు వరుసలో నిలుస్తోందన్నారు.మాఫౌండేషన్ సభ్యులు అందిస్తున్న సహాయ,సహకారాలు మరువలేనివన్నారు.మున్ముందు సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.41వ సారి రక్తదానం చేసి ఫౌండేషన్ కీర్తి ప్రతిష్టలుపెంచినమొగిలిని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# నడిరోడ్డుపై సాగుతున్న వంక

▪ కొద్ది రోజులు ఆగితే కంపు కంపే ▪ వాన వస్తే ఇదే పరిస్థితి ఎవరికీ పట్టదా ▪ విద్యార్థులు పాఠశాలకు నడిచి వెళ్లాలంటే ఇబ్బందులు తప్పవు



**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** ఆర్ అండ్ బి నడి రోడ్డుపై వంక ప్రవహిస్తుంది కొద్దిపాట వాన కురిస్తే చాలుఈవంక ఏర్పడిపోతుంది ఏందనుకుంటున్నారా అది చిట్వేలి , గరుగుపల్లి కి పోయే ప్రధాన రహదారి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్ అండ్ బి అధికారులు రోడ్డు వేశారు. వంకలు రోడ్డు ఎలా వేశారు అనుకుంటున్నారా వంకను వారే ఏర్పాటు చేశారు.ఆర్అండ్‌బిరోడ్డునిర్మాణంలో తీసుకోవలసిన జాగ్రత్తలుపట్లఅప్పటి అధికారులు విఫలమయ్యారు. వర్షం వచ్చినప్పుడు రోడ్లపై నీరు నిలవకుండా చూడవలసిన అధికారులు ఇష్టానుసారంగా రోడ్లు వేశారని విమర్శలు ఉన్నాయి. అప్పటినుండి ఇప్పటిదాకా ప్రభుత్వాలు మారాయి తప్ప చిట్వేలి నడిబొడ్డులో ఆ ప్రధాన రహదారి ఎలా ఉందో పట్టని వారు అధికారులు. పత్రికల్లో కథనాలు వచ్చినప్పుడు అలా వచ్చి చూసి వెళ్ళిపోవడం తప్ప చేసింది ఏమీ లేదని అదే ప్రాంతంలోనివాసాలు ఉంటున్న ప్రజలు అంటున్నారు. కొద్దిపాటి వర్షానికి వంకలా తయారైతే కొద్ది రోజులు ఆగితే అదే ఒక మురికి కంపు కొడుతూ దోమల ఉత్పత్తికి దోహదపడుతుంది. అదిఆర్ అండ్ బి అధికారులకు పట్టదు ఎందుకంటే రోగాల బారిన పడేది ప్రజలు కనుక అదే వీధిలో నివాసం ఉండే కుటుంబాలు ఎంతఇబ్బందులు పడుతున్నాయో వారికి తెలియదా అని ప్రశ్నించే పరిస్థితి నెలకొంది. ఇంతటి నిర్లక్ష్యం ఎందుకని ప్రభుత్వాలు నిధులు ఇస్తున్న ఇక్కడ మాత్రం ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని సింగనమాలవీధిప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్త బస్టాండ్ నుండి ప్రభుత్వాసుపత్రికి రావాలంటే ఆ రహదారిన నడవాలన్న ఎన్ని ఇబ్బందులు పడుతున్నామో ఆర్ అండ్ బి అధికారులు నడిచి ఆ కంపు నుంచి వస్తే వారికి తెలుస్తుంది మా బాధని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. నామమాత్రం పనులు చేయకుండా శాశ్వత పరిష్కారం చూపు తారని ఎదురు చూసి ఎదురు చూసి మోసపోకుమా అని మమ్ములను రోగాల బారిన పడేసి వారు ఏసీ రూముల్లో కూర్చుంటున్నారని అక్కడ ప్రజలు యద్దేవా చేశారు. అదే వంక పక్కన దర్గా, ఉన్న మీరు మొత్తం ఒక భారీ వాహనం వస్తే దర్గాలోకి ప్రవహిస్తుంది. అక్కడికి వచ్చిన భక్తులకు దుర్గంధం దోమల బెడద తప్పదు ఏమి చేయాలి ఎవరికి చెప్పాలని తలలు పట్టుకుంటున్నారు ప్రజలు. ఇక రాబోయేది వర్షాకాలం పిల్లలు నడిచి వెళ్లాలన్న ఇబ్బందికరంగా మారిందని దోమల ఉత్పత్తి ఎక్కువై జ్వరాల బారిన పడుతున్నామని ఇకనైనా మాపై దయవుంచి ఈ దుర్గందాన్ని చూసి వెళ్లిన నాయకులు అన్న స్పందించి ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి చిట్వేలి, గరువు పల్లి, ప్రధాన రహదారి సమస్య పరిష్కారం కొరకు కృషి చేయాలని ప్రజలు వేడుకుంటున్నారు.



## చిన్నఓరంపాడులో తారు రోడ్డు రహదారి ప్రారంభోత్సవంలో ముక్కా రూపానందరెడ్డి

**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్ :** ఓబులవారిపల్లి మండలం చిన్నఓరంపాడు నందు 7,52 కోట్ల వ్యయంతో నిర్మించిన తారు రోడ్డు రహదారిని ఇంచార్జ్, కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ప్రారంభించారు.ఆ రహదారిని నిర్మించిన చిన్న ఓరంపాడు నుంచి పెద్ద ఓరుంపాడు, కాకర్ల వారి పల్లి రహదారి వరకు ప్రారంభింపజేశారు. రైల్వే కోడూరు నియోజకవర్గ అభివృద్ధి అంటే ఇలా ఉంటుంది అని చేసి చూపిస్తున్న ముక్కా రూపానంద రెడ్డి స్థానిక మండలం చిన్నఓరంపాడు గ్రామంలో రహదారి అభివృద్ధి కార్యక్రమలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యం లో సి కె రోడ్డునుంచి తుమ్మకొండవడ్డిపల్లి కాకర్ల వారిపల్లి , పెద్ద ఓరంపాడు,చిన్న ఓరుం పాడు మీదుగా సిఆర్ఎ రోడ్డువరకు రహదారి నిర్మాణం చేపట్టబడు తోంది. ఈ ప్రాజెక్ట్ మొత్తం అంచనా వ్యయం 752.55 లక్షలు కావడం విశేషంఅని అన్నారు.ఈ సందర్భంగా రూపానంద రెడ్డి మాట్లాడుతూ ఈ రహదారి నిర్మాణం వల్ల గ్రామాల మధ్య రవాణా సౌకర్యం మేరుగు అయిందని, పల్లెప్రజలకు సులభమైన రాకపోకలు కలిగాయని ఆయన అన్నారు. వీటితో పాటుగా మరిన్ని అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసి ప్రజల వినియోగానికి అందించేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు రహదారి నిర్మాణపై ఆనందం వ్యక్తం చేసి, ప్రభుత్వం , ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## కుప్పాల వారి ఆత్మీయ విందుకు హాజరైన యువనేత ముక్కాసాయి వికాస్ రెడ్డి

**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలం టి.కమ్మ పల్లి పంచాయతీలోని ఎగువరెడ్డి పల్లి గ్రామానికి రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి తనయుడు యువ నేత ముక్కాసాయివికాస్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులైన కుప్పాల రామకృష్ణయ్య,సోదరులు, మరియు కుప్పాల బ్రదర్స్ అయిన, శివశంకర్ ప్రసాద్,రవీంద్ర కుమార్,తరుణ్ కుమార్ ఆహ్వానం మేరకు టి.కమ్మపల్లి క్రాస్ రోడ్డు ఎన్ టి రామారావు విగ్రహం దగ్గర నుండి తెలుగు యువత ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీతో, పూల వర్షంతో వాయిద్య, బాణాసంచాలు పేలుస్తూ భారీ ర్యాలీగా ఎగువరెడ్డిపల్లికి చేరుకుని అక్కడున్న గంగమ్మ తల్లికి కొబ్బరికాయలు కొట్టి వారు ఇచ్చిన విందును ఆరగించి పంచాయతీలోని యువతతో వికాస్ రెడ్డి మాట్లాడుతూమీరందరూ కలిసి మెలసి తెలుగుదేశం పార్టీకి, కూటమి ప్రభుత్వానికి అండదండగా ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆదేశించారు. అందులకు యువత అందరూ తప్పకుండా పార్టీ కోసం కష్టపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పుల్లంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు,ఆరే సుధాకర్ నాయుడు, జనరల్ సెక్రెటరీ పోలి జగదీశ్వర్ రెడ్డి, వెంకటసుబ్బయ్య యాదవ్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిన్నం శివయ్య, భీమిశెట్టి నారాయణ, భీముశేఖర్ రెడ్డి, మారోతు మల్లికార్జున, రాజుగుంట నరసింహ కొండేటి చెంగయ్య, వద్దన్న గారి ప్రసాద్,కంబాల సురేష్,పటం వెంకటేష్,రాజారెడ్డి,పంజగల వెంకట్, తోటసాయికుమార్, బండారు పెంచలయ్య, వేణుగోపాల ఆచారి, మరియు ఎన్.డి. ఏ కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## హర్ ఘర్ తిరంగ బైక్ ర్యాలీ ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్



**రాజంపేట, మేజర్‌న్యూస్ :** బుధవారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, రాజంపేట పట్టణ మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో, మున్సిపల్ సిబ్బంది మరియు సచివాలయసిబ్బందిఅందరూకలిసిబైక్‌ర్యాలీనిఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ పట్టణ ప్రజలకు సందేశమిస్తూ, గౌరవ ప్రభుత్వఆదేశాల ప్రకారం "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా ప్రతి పౌరుడు తమ ఇంటి పైభాగంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో దేశభక్తి భావనను మరింతగా పెంపొందించడంతో పాటు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని కమిషనర్ సూచించారు.



## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాధ్యతలు చేపట్టిన పగడాల వరలక్ష్మి



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు మండలంలోని కె బుడు గుంట పల్లె పంచాయతీ పరిధిలో గల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టిన చైర్మన్ పగడాల వరలక్ష్మి. ఈ సందర్భంగా కమిటీ సభ్యులతో కలిసి మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గానికి కూటమి ప్రభుత్వం మొట్టమొదటిసారిగా మహిళలకు మార్కెట్‌కమిటీచైర్మన్ పదవి ఇవ్వడం ఎంతో సంతోషించదగ్గ విషయమని అన్నివేళలా పవన్ కళ్యాణ్ కు రుణపడి ఉంటామని ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేసే ఆయనకు మంచి పేరు తెస్తామని అన్నారు. రైతులకు అందుబాటులో ఉంటూ తనపై ఉంచిన బాధ్యతను నిరంతరం రైతులకు అందుబాటులో ఉండి సేవలను కొనసాగిస్తానని అన్నారు. కూటమిప్రభుత్వం తనకు సహకరించిన ప్రతి ఒక్క నేతకు అందుబాటులో ఉండి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమె భర్త పగడాల చంద్రశేఖర్ మార్కెట్ కమిటీ కార్యదర్శి లక్ష్మీకాంత బాబు సిబ్బంది విద్యావతి , కదిరి భాష డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హర్ ఘర్ తిరంగా ప్రతిజ్ఞ కార్యక్రమం

**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ యం భాస్కర్ రెడ్డి అధ్యక్షతన మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా బుధవారం విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రారంభించి, ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరేయాలని ఆయన పిలుపునిచ్చారు. అధ్యాపకులు, విద్యార్థులు అయ్యవారిపల్లె గ్రామంలో జెండాల ప్రాధాన్యతను వివరిస్తూ వాటిని ఆయా ఇళ్లపై ఎగరవేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# మత్తు పదార్థాల వల్ల భవిష్యత్తు అంధకారం : మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలిద్దాం



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** కొందరు మత్తుకు అలవాటు పడి భవిష్యత్తును విచ్ఛిన్నం చేసుకుంటున్నారని, సమాజం లోని ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలను విక్రయించే లేదా వినియోగించు వారి వివరాలను పోలీసు శాఖ కు అందించి అలాంటి వారిలో మార్పు తీసుకొచ్చేం దుకుకృషి చేయాలని అధికారులు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ గుప్తా ఆదేశాల మేరకు ఈగల్ ఐజీ రవికృష్ణ సూచనలతో జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా జిల్లాలోని ఉన్నత పాఠశాలలు, కళాశాలల్లో బుధవారం యాంటి డ్రగ్స్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సమాజంలో యువత మత్తుకు అలవాటు పడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని, పలువురు మత్తు పదార్థాలకు అలవాటు పడి, డబ్బుల కోసం నేరాలు హత్యలకు సైతం పాల్పడుతూ, మంచి భవిష్యత్తును కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మీరు నివసించే చుట్టుపక్కలప్రాంతాలలోఎవరైనామత్తు పదార్థాలకు అలవాటు పడ్డట్లు గుర్తించినా లేదా గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారం తెలిస్తే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 ద్వారా వెంటనే పోలీసు లకుసమాచారంఅందించాలనిసూచిం చారు. తల్లిదం డులు ఎంతో బాధ్యతగా తమ పిల్లలు ఉన్నతమైన స్థాయిలో ఉంటారని కలలుగన్న వారి కలలను కల్లలుగా చేస్తున్నారని, మత్తు పదార్థాలు సేవించడం వల్ల మైండ్ తో పాటు, విచక్షణా శక్తిని కోల్పోతున్నారని, సామాజిక ,మానసిక, శారీరక, అనారోగ్యాలు, ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతూసమాజంనుండిదూరమవు తున్నారన్నారు. పోలీసు యంత్రాంగం గంజాయి, ఇతర నిషేధిత మత్తు పదార్థాలు ఏ మూల విక్రయించినా దాడులు నిర్వహిస్తు, రూపుమాపేందుకు కఠిన చర్యలు చేపడుతున్నారని, గంజాయి ఎక్కడెక్కడ ఉందో వాటి మూలాలకు వెళ్లి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రాణాంతకమైన మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు నో చెప్పేలా పోలీస్ శాఖకు సహకరించి యువత బంగారు భవిష్యత్తు కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మాదకద్రవ్యాల సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండి ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండేందుకు తమ వంతు కృషి చేస్తామని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు చేసే వ్యక్తుల సమాచారాన్ని పోలీసు శాఖకు తెలి యచేస్తానని ఉన్నత పాఠశాలలు/కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేశారు.



# అంబరాన్నంటిన ముందస్తు స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

– మదనపల్లెలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా – ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన





**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లి పట్టణంలో బుధవారం మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. 79వ స్వాతంత్ర్య దినోత్సవ ముందస్తు వేడుకలు మదనపల్లెలో కనుల పండుగగా జరిగాయి.స్థానిక మిషన్ కాంపౌండుకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా, టిడిపి నాయకులు,కూటమి నాయకులు,పట్టణ ప్రజలు పెద్దఎత్తున చేరుకోగా పట్టణంలోని పలు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యా యులు, అంగన్వాడీ వర్కర్స్,డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులు,పట్టణ పుర ప్రజలు పెద్దఎత్తున చేరుకున్నారు.ప్రతిఒక్కరి చేతిలో మువ్వన్నెల జెండాను చేత పట్టుకొని 79వ స్వాతంత్ర దినోత్సవ ముందస్తు వేడుకలను అట్టహాసంగా నిర్వహిం చారు.స్వాతంత్ర్యసమరయోధుల త్యాగా లను స్మరి స్తూ, పట్టణం నలుమూలల వందేమాతరం గీతాలను వినిపిస్తూ గొప్ప ప్రదర్శన చేపట్టారు. మిషన్ కాంపౌండ్ నుంచి బయలుదేరిన ప్రదర్శన స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం మీదుగా చిత్తూరు బస్టాండ్,టౌన్‌బ్యాంక్ సర్కిల్,బెంగళూరు బస్టాండ్, శ్రీకృష్ణదేవరాయల సర్కిల్ నుంచి అనిబిసెంట్ వర కుసాగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ మదనపల్లిలో అనాదిగా వస్తున్నస్వాతంత్ర్య దినోత్సవ ముందస్తు వేడుకలను ఇంతఘనంగానిర్వహించిన విద్యార్థులకు, విద్యాసంస్థల ప్రతినిధులకు, డ్వాక్రా సంఘాల మహిళలకు,పట్టణ ప్రజలకు దన్యవాదాలు తెలిపారు.ప్రతి ఏడాది ఇదేవిధంగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.జాతీయగీతం పుట్టిన మదనపల్లెలో ఇలాంటి వేడుకలకు వేదిక అవ్వడం,వేడుకల్లో ప్రజ లందరూ స్వచ్ఛందంగాపాల్గొంటూ మద్దతివ్వడం భావితరాలకు ఆదర్శంగా ఉందన్నారు.

# చెరువును తలపిస్తున్న కోసువారిపల్లి రోడ్డు..

సూర్య కథనానికి స్పందన..



**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె – కోసువారిపల్లె ప్రధాన రోడ్డు గత వైకాపా పాలనలో మరమ్మతులకు నోచుకోలేదు. ఈ విషయమై నేటి దినపత్రిక సూర్యలో చెరువును తలపిస్తున్న కోసువారిపల్లి రోడ్డు శీర్షిక వార్త ప్రచురితమైంది. దీనిపై స్పందించిన తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి తీవ్రంగా స్పందిం చారు. వెంటనే పి ఎం జి ఎస్ వై నిధులతో రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టాలని సంబంధిత పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. బుధవారం పంచాయతీరాజ్ శాఖ ఈ.ఈ నాగరాజు, డి.ఇ శ్రీనివాసులు, ఏ.ఈ లు నిరంజన్ రెడ్డి, అనితలు ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన నాణ్యత నియంత్రణ క్షేత్రస్థాయి(ఫీల్డ్ )ప్రయోగశా లను ప్రారంభించారు. అనంతరం వారు కాంట్రాక్టర్ కృష్ణమోహన్ నాయుడు, రాజేష్ నాయుడులతో కలసి కోసువారిపల్లి రోడ్డును పరిశీలించి కోసువారిపల్లెకు రూ7.45 కోట్లు తో డబుల్ రోడ్డు ఎనిమిది కిలోమీటర్ల మేర నాణ్యత లోపం లేకుండా నిర్మాణం త్వరలో చేపడతామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా త్వరగా పనులు ప్రారంభించి నాణ్యత లోపం లేకుండా నిర్మాణం చేపడతామనిహామీఇచ్చారు.రోడ్డుపనులు చేపట్ట దంపై టిడిపి నాయకులు పురుషోత్తం, సోమశేఖర్, కోసువారిపల్లెప్రజలు,ఆస్పత్రిఉద్యోగులు, వాహన దారులు, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# గుర్రప్ప పాళెం గ్రామస్తుల సుదీర్ఘమైన కల వంతెన

**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరులో 5 కోట్ల 70 లక్షల వ్యయంతో గుర్రప్పాళెం వంతెన 16 గ్రామాల కల సాకారం చేసిన టీడీపీ పార్టీ ఇంచార్జి ,కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి భూమి పూజ కార్యక్రమం చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులసుదీర్ఘమైనకల అని అన్నారు.బుదవారం కోడూరు మండలం గుంజన ఏరు వద్ద 5 కోట్ల 70 లక్షల వ్యయంతో నిర్మించబడనున్న వంతెనకు భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. కోడూరు నుండి గుర్రప్పాళెం వరకు నిర్మించబడుతున్న ఈ వంతెన సుమారు 16 గ్రామాలకు రాకపోకల సౌకర్యాన్ని కల్పించి ప్రజలకు ఒక వరంగా మారనుందని ఆయన అన్నారు.ఇది అనేక సంవత్సరాలుగా ఈ వంతెన నిర్మాణం కోసం స్థానిక గ్రామస్థులు పోరాటం కొనసాగించారు. ఆ దీర్ఘకాలిక ఆకాంక్ష, ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న రూపానంద రెడ్డికృషితో ఈనాడు రూపుదిద్దుకుంటోంది. ఈ వంతెన నిర్మాణం పూర్తయిన తర్వాత కోడూరు అభివృద్ధికి ఇది ఒక మైలురాయిగా నిలుస్తుందని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర



మంలోమాజీ ఎమ్మెల్సీ, టిడిపి నాయకులు బత్యాల చెంగల్ రాయుడు, యువ నాయకులు ముక్కా సాయివికాస్‌రెడ్డి అధికారులు,కూటమి నాయకులు, గ్రామపెద్దలు,యువత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మిట్స్ యూనివర్సిటీ యాక్టింగ్ వైస్ ఛాన్సలర్‌గా డాక్టర్ సి.యువరాజ్



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్) డీమ్డ్ టు బి యూనివర్సిటీకి యాక్టింగ్ వైస్ ఛాన్సలర్‌గా ప్రొఫెసర్ సి.యువరాజ్ నియమితులయ్యారు. బుధవారం అధికారిక ఉత్తర్వు జారీ చేసిన అనంతరం విశ్వవిద్యాలయ ఛాన్సలర్ మరియు వ్యవస్థాపకుడు డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి ఈ ప్రకటన చేశారు.విశ్వవిద్యాలయ ప్రో–ఛాన్సలర్ ఎన్.ద్వారకానాథ్ ఈ నియామక ఉత్తర్వును అధికారికంగా ప్రొఫెసర్ సి.యువరాజ్‌కు అందజేశారు.ఈ సందర్భంగా ఛాన్సలర్ మాట్లాడుతూ యాక్టింగ్ వైస్ ఛాన్సలర్ హోదాలో ప్రొఫెసర్ సి.యువరాజ్ విశ్వవిద్యాలయం వృద్ధి మరియు అభివృద్ధికి అవసరమైన అన్ని విద్యా,పరిపాలనా,ఆర్థిక పాలన మరియు ఇతర వ్యూహాత్మక విషయాలను పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు.ఆయన సారాధ్యంలో యూనివర్సిటీ అభివృద్ధి పథంలో పయనిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# ఒంటిమిట్ట అభివృద్ధికి ఉప ఎన్నికల్లో టిడిపి విజయం నాంది

**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల్లో భాగంగా 12వతేదీనిర్వహించినఉపఎన్నికలుహెూరాహెూరీగా సాగాయి. అంతేకాకుండా ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి తమదైన ఆలోచనతో సమాధానం ఇచ్చారు. ఒంటిమిట్ట మండలం అభివృద్ధి మార్గంలో నడవాలని, ఇక ఉండేది తెలుగుదేశం పార్టీ అధికార పార్టీ కావడం, ఒంటిమిట్ట మండలం పాడి పంటలతో సస్యశ్యామలంగా మారుతుందని ప్రజలు ఆలోచించి తమ ఓటుహక్కునువినియోగించుకున్నారు.అంతేకాకుండాఅధికార పార్టీ ఒంటిమిట్ట చెరువుకు శ్రీరామ ఎత్తిపోతల పథకం నుంచి పైప్లైన్ ను బాగు చేయించి చెరువు నింపుతారని ఆశిస్తున్నారు. చుట్టుపక్కల గ్రామాల్లో కొన్ని వేల ఎకరాల పొలాలకు నీరు అందుతుందని కరువు కాటకాల నుంచి బయట పడతామని ఆలోచిస్తున్నారు.జడ్పిటిసి అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డిని ఒంటిమిట్ట ప్రజలు ఎంతో ఆదరించారనీ.ఆగస్టు14వతేదీన కౌంటింగ్ ప్రారంభమవుతుందని కచ్చితంగా తెలుగుదేశం పార్టీ జడ్పిటిసి అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డి అత్యధిక మెజారిటీతో గెలుపు సాధిస్తారని ఒంటిమిట్ట ప్రజలు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

# బి.కొత్తకోట,పీటీఎం మండలాల్లో సబ్ కలెక్టర్ సుడిగాలి పర్యటన

– చల్లా కళ్యాణికి ఘన స్వాగతం పలికిన రెవెన్యూ అధికారులు

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** ఇటీవల మదనపల్లి నూతన సబ్ కలెక్టరుగా బాధ్యతలు స్వీకరించిన చల్లా కళ్యాణి బుధవారం తంబళ్లపల్లె నియోజకవర్గం బి.కొత్తకోట,పెద్దతిప్పసముద్రం మండలాల్లో సుడిగాలి పర్యటన చేశారు. ఇందులో భాగంగా రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించి ప్రజలకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని,పిజిఆర్ఎస్ లను వీలైనంత త్వరగాపరిష్కరించాలని అధికారులకు సూచించారు.బి.కొత్తకోట మండలంలో పెండింగులో ఉన్న 19 వేల కులగణనను సుమోటోగా పరిష్కరించి ఆన్లైన్ పొందుపరచాలనిఅధికారులకు ఆదేశించారు.రీ సర్వే ప్రక్రియను సమస్యలకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించి త్వతరగతిన పూర్తిచేయాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా కొందరు రైతులకు నిధులు జమ కాలేదని పెండింగులోఉన్నరైతులకుఆధార్‌సిడింగ్‌చేసివారిసమస్యలను పరిష్కరించాలని అధికారులకు సబ్ కలెక్టర్ తెలియజేశారు.అనంతరం బి.కొత్తకోట తహసిల్దార్ కార్యాలయంలో వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల వద్ద నుండి అర్జీలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ భావజాన్,డిప్యూటీ తహసిల్దార్ బాలాజీ,మండల సర్వేయర్ ముబారక్,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## సాకే వారి వివాహ మహోత్సవానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన ముక్కా సాయి వికాస్ రెడ్డి



**చిట్వేలి, మేజర్ న్యూస్ :** చిట్వేల్ మండలం పోలో పల్లి పంచాయతీ బోయ పల్లి గ్రామ వాస్తవ్యులు శ్రీ సాకే నరసయ్య , శ్రీమతి సాకే లక్ష్మి దేవి, ఆహ్వానం మేరకు వారి కుమారుడు హరీష్ నందిని వివాహం బోయ పల్లి గ్రామం వారి నివాసం నందు నిర్వహించిన ఈ కార్యక్రమనికి రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి , కుమారుడు యువ నేత ముక్కా సాయి వికాస్‌రెడ్డి,రాజుకుంట సర్పంచ్, టిడిపినాయకులుగుత్తినరసింహ, ముఖ్య అతిథిగా హాజరై వధూవరులను ఆశీర్వదించారు . ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమినేతలు,మాజీ ఎంపీటీసీ శివకుమార్ రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాజంపేట ఎంపీపీగా ఆరెళ్ల రమణమ్మ




**రాజంపేట ,మేజర్‌న్యూస్ :** రాజంపేట మండల పరిషత్ అధ్యక్షురాలుగా కూచివారిపల్లి - 2 ఎంపీటీసీ ఆరెళ్ళ రమణమ్మ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికలఅధికారిఎం.నరసింహమూర్తిప్రకటించారు.రాజంపేటమండల పరిషత్ కార్యాలయ సభా భవనంలో బుధవారం ఈ ఎన్నికను నిర్వహించారు. ఆమెను ఆర్. బుడుగుంట పల్లె ఎంపిటిసి ఆకేపాటి రంగారెడ్డి, తాళ్లపాక ఎంపిటిసి డి. మధు సూధన వర్మ ప్రతిపాదించారు. ఈ సమావేశానికి 14 మంది ఎంపీటీసీలు హాజరయ్యారు. ఎంపీడీవో వరప్రసాద్ పాల్గొన్నారు.

## పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ బత్యాల

**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** బుధవారం రైల్వేకోడూరు పట్టణం పాత బజారులోని బలిజవీధిలో ఉన్న శ్రీ గంగమ్మ తల్లి బత్యాల భవన్ కళ్యాణమండపం నందు జరిగిన స్థానిక మండలం గంగురాజుపోడు గ్రామానికి చెందిన పెరుగు నాగూరు వారి కుమారుడైన పవన్ కుమార్ , నీలిమ వివాహ మహోత్సవంలో పాల్గొన్నారు.ఆదేవిధంగా శ్రీ ఆర్యవైశ్య సమాజ కళ్యాణ మండపం నందు జరిగిన రైల్వేకోడూరు పట్టణం గాండ్లవీధికి సంబంధించిన నల్లంశెట్టి పూల కుమార్ వారి కుమారుని గణేష్ ,విజయలక్ష్మి వివాహానికి కూడా హాజరయ్యారు. కాగా స్థానిక మ్యాంగో యార్డ్ వద్ద ఉన్న శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థాన కళ్యాణ మండపం నందు జరిగిన ఈ మండలానికి చెందిన జంగిటివారిపల్లి గ్రామ వాస్తవ్యులు గుగ్గిళ్ళ సుధాకర్ వారి కుమారుని వివాహంలో పాల్గొని వెంకటేష్ ,శివ కన్య అను నూతన వధూవరుల పలు జంటలను శాలువాలతో సత్కరించిన మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఐ.ఎస్.టీ.ఈ ఏపీ వారి చే మిట్స్ యూనివర్శిటీలో స్టూడెంట్ చాప్టర్



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మిట్స్ కళాశాలకు ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్,ఆంధ్రప్రదేశ్ (ఐ.ఎస్.టీ.ఈ ఏపీ) వారిచే స్టూడెంట్ చాప్టర్ కార్యక్రమాన్ని ప్రొఫెసర్ బి.ఈశ్వర్ రెడ్డి,సెక్రటరీ ఐ.ఎస్.టి.ఈ, ఆంధ్రప్రదేశ్ డాక్టర్ పొట్లూరి రవీంద్ర బాబు, నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్,ఐ.ఎస్.టి.ఈ-ఆంధ్రప్ర దేశ్ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ బి.ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఇది విద్యార్థులలో వృత్తిపరమైన సాంకేతిక వృద్ధిని పెంపొందించడంలో ఒక ముఖ్యమైన మైలురాయి అని అన్నారు.సాంకేతిక విద్య యొక్క ప్రాముఖ్యతను తరువాత తరం ఇంజనీర్లు సాంకేతిక నిపుణులను రూపొందించడంలో ఐ.ఎస్.టిఈ పాత్ర స్ఫూర్తిదాయకమని,విద్యార్థులకు వారి జ్ఞానం,నైపుణ్యాలు నాయకత్వ సామర్థ్యాలను పెంపొందించడానికి ఒక వేదికగాఉపయోగపడుతుందనిఆయన అన్నారు. ఐఎస్ టిఈ (ఐ.ఎస్.టి.ఈ) చాప్టర్ నిర్వహించే టెక్నికల్ వర్క్‌షాప్‌లు,సెమినార్‌లు మరియు శిక్షణా సెషన్‌లలో పాల్గొనడం ద్వారా విద్యార్థులు ఇంజనీరింగ్ టెక్నాలజీ రంగాల్లోని తాజా పోకడలు సాంకేతికతలపై అప్‌డేట్‌గా ఉండగలరన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న పరిశ్రమ నిపుణులు, పరిశోధకులు తోటి విద్యార్థులతో కళాశాలలోని విద్యార్థులను కలుపుతుందని, తద్వారా టెక్నాలజీలో గల దినదినాభివృధి వారి అనుభవాలను పంచుకోవడానికి మంచి అవకాశంగా ప్రోత్సహిస్తుందన్నారు.భవిష్యత్తులో కెరీర్ అవకాశాల కోసం విలువైన సంబంధాలను ఏర్పరచుకోవడంలో విద్యార్థులకుమంచిఅవకాశమని ఆయన అన్నారు. కళాశాలప్రిన్సిపాల్‌డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడు




తూఐ.ఎస్.టి.ఈ సభ్యులకు జర్నల్‌లు,ప్రచురణలు మరియుప్రత్యేకమైన వెబ్‌నార్లతో సహా విద్యార్థులకు సాంకేతికతఇంజనీరింగ్ విద్య రంగంలో నిపుణులు పరిశోధకుల అనుభవాల నుండి నేర్చుకునే అవకాశాన్ని కల్పిస్తాయన్నారు. కావున విద్యార్థులు ఐఎస్ టిఈ సభ్యత్వంను పొందాలని,ప్రతి ఒక్క ఇంజనీరింగ్‌విద్యార్థికిఇది ఎంతో అవసరమన్నారు. జాతీయస్థాయిపోటీల్లోపాల్గొనేఅవకాశాలు, ఆవిష్కరణ పరిశోధనలను ప్రోత్సహించడం మొదలైన ఎన్నో ప్రయోజనాలు ఐఎస్ టిఈ స్టూడెంట్ కు ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో ఐ.ఎస్.టి.ఈ కో-ఆర్డినేటర్ డాక్టర్ శ్రీ దివ్య,విభాగాధి పతులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల వల్ల భవిష్యత్తు అంధకారం

**ఎస్ ఐ మల్లికార్జున రెడ్డి**

**నందలూరు మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ డి జి పి హరీష్ గుప్తా ఆదేశాల మేరకు, ఈగల్ ఐజి ఎ కే రవి క్రిష్ణ సూచనలతో అన్నమయ్య జిల్లా ఎస్ పి విద్యా సాగర్ నాయుడు ఆదేశాల.మేరకు జిల్లా వ్యాప్తంగా లినషా ము భారత్ అభియాన్‌లి కార్యక్రమము నందలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు పాఠశాల లో బుధవారం మాదక ద్రవ్యాలు నిషేధిత కార్యక్రమం పోలీస్ ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ ఐ మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు కృందీసే మాదకద్రవ్యాలు పూర్తిగా నిర్మూలిద్దాం అంటూ పిలుపునిచ్చారు. యువత మత్తుకు అలవాటు పడి భవిష్యత్తు విచ్ఛిన్నం చేసుకుంటున్నారు అని , సమాజంలోని ప్రతి ఒక్కరు మత్తు పదార్థాలు విక్రయించే లేదా వినియో గించే వారి వివరాలు పోలీస్ శాఖ కు అందజేసి అలాంటి వారిలోమార్పు తీసుకొని వచ్చేందుకు కృషి చేయాలివిద్యార్థులకుపిలుపునిచ్చారు. తల్లిదండ్రులు ఎంతో భాద్యతగా తమ పిల్లలు ఉన్నత స్థాయి లో ఉంటారనికలలుగన్నవారికలలను కల్లగా చేస్తున్నారని, మత్తు పదార్థాలు సేకరించడంవల్ల మనిషి విచక్షణ శక్తి కోల్పోతారని, సామాజిక ,మానసిక, శారీరక,అనారోగాలు,ప్రాణాంతక వ్యాధుల భారిన పడి సమాజానికి దూరం అవుతున్నారు అని



అన్నారు. పోలీస్ యంత్రాంగం నిషేధిత మత్తు పదార్థాలుఎక్కడవిక్రయించిన దాడులు నిర్వహించి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేసి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాయిబ్రాహ్మణుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

- టిడిపి రాష్ట్ర నాయిబ్రాహ్మణ సాధికారిక సమితి నాయకుడు మంగళ ప్రభాకర్ హర్షం - ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** నాయి బ్రాహ్మణులకి 200 యూనిట్లు ఉచిత కరెంటు ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేస్తూ కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికారక సమితి నాయకులు మంగళ ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు.ఇందులో భాగంగా బుధవారం బి.కొత్తకోట పట్టణంలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మంగళ ప్రభాకర్ మాట్లాడుతూ టిడిపి ప్రతి పక్షంలో ఉన్నప్పుడు బార్బర్ షాపులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇస్తానని మాట ఇచ్చిన కూటమి ప్రభుత్వం,మాట నిలబెట్టుకున్నందుకుగాను అలాగే ప్రభుత్వం



అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో దేవాలయాల్లో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణ సోదరులకు కనీస వేతనం 20 వేల నుండి 25 వేల వరకు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని తెలిపారు.అలాగే రాష్ట్రంలోని ఎండోమెంట్ దేవాలయాల్లో పాలక మండలిలో ఒక నాయి బ్రాహ్మణుడిని తీసుకోవాలని జీవో తీసుకు వచ్చిన ఘనత కూటమి ప్రభుత్వం,నారా చంద్రబాబు నాయుడుకే చెల్లిందన్నారు.అలాగే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్,బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, టీటీడీపాలకమండలిసభ్యులు వైద్యం శాంతారామ్, తెలుగుయువతరాష్ట్రఅధ్యక్షులుశ్రీరామ్ చినబాబులకి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారుఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సమితి తంబళ్లపల్లి నియోజకవర్గం అధ్యక్షుడు బి.హరిచంద్ర ప్రసాద్,బి.కొత్తకోట మండల అధ్యక్షుడు జె.మల్లికార్జున,కార్యదర్శి బి.గణేష్, ఉపాధ్యక్షుడు ఎస్.రమేష్,కమిటీ సభ్యులు బి.చంద్ర, బి.సూరి, బి.మణికంఠ, బి.వెంకటేష్, ఏ.విశ్వనాథ్, కే.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బొప్పాయి ధరలపై ఫిర్యాదు ఇచ్చేందుకు హెల్ప్ లైన్ నెంబర్లు ఏర్పాటు

**తప్పుడు ఫిర్యాదులు ఇచ్చిన వారిపై కఠిన చర్యలు - సబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన**

**రాజంపేట, మేజర్ న్యూస్ :** బొప్పాయి ధరలపై ఫిర్యాదు ఇచ్చేందుకుహెల్ప్‌లైన్ నెంబర్లు (9573990331, 9030315951) ఏర్పాటు చేశామని, తప్పుడు ఫిర్యాదులు ఇచ్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడునని రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన తెలిపారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ. రాజంపేట డివిజన్ పరిధిలోని రైతులు బొప్పాయి పంటకు సంబంధించి ప్రస్తుతం మార్కెట్ ధర అనగా కిలో తొమ్మిది రూపాయల కంటే తక్కువ ధరపొందుతుంటేఆరైతులురాజంపేట కార్యాలయం లో ఏర్పాటుచేసిన హెల్ప్ లైన్ నెంబర్లకు ఫోన్ చేసి తమ ఫిర్యాదు ఇవ్వవచ్చని తెలిపారు. హెల్ప్ లైన్ నెంబర్లు : 9573990331 ( ఉదయం 07.00 గంటల నుండి మధ్యాహ్నం 02.00 గంటల వరకు) 9030315951 (మధ్యాహ్నం 02.00 గంటల నుండి అర్ధరాత్రి 12.00 గంటల వరకు) రైతులు తమ ఫిర్యాదు నమోదు చేసేటప్పుడు క్రింది వివరాలను తప్పనిసరిగా తెలియపరచాలని ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ సూచించారు. 1. రైతు పేరు 2. గ్రామం పేరు 3. సర్వే నెంబరు4. నివాసం ఉండే చిరునామా 5. ట్రేడర్ పేరు 6. ధర



7. వాహనం నెంబరు 8. తప్పుడు ఫిర్యాదులు ఇచ్చిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ పేర్కొన్నారు.

# కాటమరాజు స్థల పట్టాను రద్దు చేయండి

గ్రామ ప్రయోజనాల కోసం కాటమరాజు స్థలాన్ని గుడి ఉత్సవానికి కేటాయించండి – జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెమకూరి



**గాలివీడు,మేజర్‌న్యూస్ :** కొన్ని వందల సంవత్సరాల గా గ్రామ ప్రజలందరూ సంక్రాంతి నాడు కాటమరాజు దగ్గర చిట్ల కుప్ప వేసుకొని పశువులను బెదిరిస్తూ పండగ చేసుకుంటూ వస్తున్నారని ఈ స్థలాన్ని అదే గ్రామానికి చెందిన వేరే వ్యక్తి పట్టా చేసుకొని చుట్టూ కంచవేశాడని ఈ స్థలానికి సంబంధించి డీకేటి పట్టాను రద్దుచేసి గ్రామప్రయోజనాలకోసం కాటమరాజు ఉత్సవానికి ఆ స్థలాన్ని కేటాయించాలని జిల్లా కలెక్టర్ చెమకూరి శ్రీధర్ తాసిల్దార్ భాగ్యలతకు సూచించారు. నూలువీడు పంచాయతీ నాగూరి వండ్లపల్లెకు సమీపంలో గత కొన్ని వందల సంవత్సరాలుగా సంక్రాంతి నాడు జరుపుకొని కాటంరాజు ఉత్సవ స్థలాన్ని అదే గ్రామానికి చెందిన వేరే వ్యక్తి డికెటి పట్టా చేయించుకుని దాని చుట్టూ కంచవేసి న విషయాన్ని గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు బుధవారం స్థానిక తాసిల్దార్ తో కలిసి కలెక్టర్ కాటంరాజు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మరొకసారి మా ఊరు పుట్టిన నాటి నుంచి ప్రతి ఏడాది సంక్రాంతి పండగ రోజున అంగరంగ వైభవంగా కాటమరాజు ఉత్సవాన్ని జరుపుకుంటున్నామని ఈ స్థలాన్ని ఇదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి గ్రామ ప్రజలకు తెలియకుండా డీకేటి పట్టా చేయించుకున్నాడని కలెక్టర్కు తెలియజేశారు. డీకేటి పట్టా చేయించుకోవడమే కాకుండా ప్రస్తుతంకాటంరాజు ఉత్సవానికి జరుపుకోవడానికి కూడా అవకాశం లేకుండా చుట్టూ కంచవేశాడని తెలిపారు. మా గ్రామంలో ప్రస్తుతం 300 వరకు పశువులు కలవని తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కాటంరాజు స్థలాన్ని ఆక్రమించుకున్న కుటుంబ సభ్యులకు ఎన్ని ఎకరాల వరకు డీకేటి పట్టా ఉన్నది, ఎంతమంది పేర్ల మీద డికెటి ఉన్నది అనే విషయాన్ని పరిశీలించి వెంటనే కాటమరాజు స్థలాన్ని ఆక్రమించుకొన్న డీకేటి పట్టాను రద్దు చేయడానికి తగిన ప్రతిపాదనలు తమకు పంపాలని తాసిల్దార్ కు తెలియజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ గ్రామ ప్రజలందరూ కాటంరాజు ఉత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నదని ప్రస్తుతం ఆ స్థలాన్ని పట్టా చేయించుకొని అందులోకి ఎవరిని వెళ్లకుండా కంచ వేయడం అన్యాయమని కలెక్టర్ తెలిపారు. గుడి స్థలాలను చెరువు కబ్జాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎక్కడ కూడా ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని రెవిన్యూ అధికారులకు సూచించారు. కాటమరాజు స్థల వివాదానికి సంబంధించి తమ దృష్టికి వచ్చిందని తాను ఇరుపక్షాలతో మాట్లాడి కాటంరాజుకు ఉత్సవాన్ని జరుపుకోవడానికి స్థలం ఇవ్వాలని తాను కూడా వారికి తెలియజేసినట్లు తాసిల్దార్ భాగ్యలత కలెక్టర్కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్, బిల్డింగ్ రూల్సుపై అవగహన సదస్సు



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** పలమనేరు,కుప్పం మదనపల్లి పట్టణాభివృద్ధి సంస్థ (పికెయం యుడిఎ) పరిధిలోని భవన నిర్మాణ అనుమతులు మాన్యువలుగా కాకుండా ఆన్ లైన్ ద్వారానే ఇవ్వాలని పికెయంయుడిఎ వారు సూచించారు. పికెయం యుడిఎ పరిధిలో గల భవన నిర్మాణ,లే అవుట్ల అనుమతులపై

– పికెయం యుడిఎ జాయింట్ కలెక్టర్ కం వైస్ చైర్ పర్సన్ వెల్లడి

పలమనేరు,కుప్పం మదనపల్లి రెవిన్యూ డివిజన్ పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం మంగళవారం మరియు బుధవారం జరిగింది. ఈ సందర్భంగాపీకెయంయుడిఎప్రణాళికావిభాగం ప్లానింగ్ ఆఫీసర్ ఐ.సంధ్య, ప్లానింగ్ ఆఫీసర్ అసిస్టెంట్ కె.ఆర్.మధు మరియు ఎ.డియమ్ లు భవన నిర్మాణం,లేఅవుట్ల అనుమతులు బి.సుదర్శనంలు (ఆన్ లైన్ ద్వారా),అనధికార లే అవుట్ల క్రమబద్దీకరణ,మాస్టర్ ప్లాన్ లు మరియు ఇతర పట్టణ ప్రణాళిక కార్యకలాపాలుగురించిఅవగాహనకల్పించారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనధికార లే అవుట్ల క్రమబద్దీకరణ కొరకు విడుదల చేసిన జి.ఒ.యంయస్. 134 తేది : జులై 26,2025 ప్రకారం పంచాయతీ పరిధిలో వెలసిన అనధికార లే అవుట్ల క్రమబద్దీకరణ చేసుకో వలసిందిగా కోరుతున్నామని,ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొవాలని లేనియెడల భవిష్యత్తులో అనధికార లే అవుట్లలో గల ప్లాట్లకు ఎటువంటి భవన నిర్మణ అనుమతులు ఇవ్వబోరనిప్లాట్లు కొనుగోలు లేకుండా అన్ని రిజిస్ట్రేషన్ కార్యలయాల నందు నమోదుచేయబడునని తెలిపారు. ఈక్రమబద్ధీకరణకొరకు దరఖాస్తు చేసుకొనుటకు చివర అక్టోబర్ 24,2025గా నిర్ణయించబడిందని జాయింట్ కలెక్టర్ కమ్ వైస్ చైర్ పర్సన్,పికెయం యుడిఎ మీడియా ద్వారా ప్రజలను కోరారు.

# భారత్‌ను చులకన చెయ్యడమే రాహుల్ లక్ష్యం

▪ స్వార్థ ప్రయోజలకోసం దేశ ప్రతిష్ఠను పణంగా పెడుతున్నారు ▪ చేతగానితనాన్ని కప్పి పుచ్చుకునేందుకే రాహుల్ ప్రయత్నాలు ▪ పోతు గుంట రమేష్ నాయుడు



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** తన చేతగాని తన్నాన్ని కప్పిపుచ్చుకునేందుకే రాహుల్ గాంధీ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని బీజేపీ నాయకులు పోతు గుంట రమేష్ నాయుడు తెలియజేశారు. రాజంపేటలోని పార్టీ కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి గందరగోళాన్ని సృష్టించడానికి, రాహుల్ గాంధీ రాజ్యాంగ వ్యవస్థలు మరియు ప్రక్రియలపై బురద జలుతున్నాడని అన్నారు. ఈ కొత్త నైజం రాహుల్ గాంధీకే చెల్లిందని, ఎన్నికల కమిషన్ పైన చేసిన ఆరోపణలకు అధికారికంగా కంప్లైంట్ ఇమ్మంటే ఇవ్వకుండా పారిపోవడం ఎంతవరకు సమంజసం అనివారన్నారు. ఎన్నికలలో ఓడిపోవడం సాకులుగా తప్పుడు వాదనలు చేయడంఎన్నికల సంఘం అడిగినా అధికారకంగా పిర్యాదులు ఇవ్వక పోవడం,ధ్రువీకరించదగిన రుజువులతో మద్దతు ఇవ్వకపోతే తప్పుడు వాదలనుకు మద్దతు ఇవ్వడానికి నిరాకరించడం, నకిలీ వార్తలతో దేశంలో గందరగోళం సృష్టించడం, కర్ణాటక మహదేవపుర ఆరోపణ వెనక ఉన్న రహస్యం. 6,59,826 శివాజీనగర్ , చామరాజ్ పేట ,మహాదేవపురశివాజీ నగర్ 2,00,912చామరాజ్ పేట 2,44,580 మహదేవపుర 6.5 లక్షో ల ఓటర్ల తో రాష్ట్రం లోనే అతిపెద్ద అసెంబ్లీ నియోజకవరార్గాలలో ఒకటి కాంగ్రెస్ ఆధిక్యంలో ఉన్న శివాజీ నగర్ మరియు చామరాజ్ పేట ఓటర్లు కలిపి కేవలం 4.5 లక్ష లు మాత్రమే. మైనారిటీలు ఎక్కువగా ఉండే శివాజీ నగర్ మరియు చామరాజ్ పేటలలో నకిలీ ఓటర్లు ఉండటం తీవ్ర ఆందోళన రేకెస్తుంది. మతపరమైన విభజనకు ఒక కుట్ర జరుగుతుందేమో అని రాహుల్ గాంధీ ప్రవర్తన చూస్తే అర్థమవుతుందనీ, ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీ హోదాలో ప్రజలను మెప్పించి ఒప్పించి ప్రజల మద్దతుతో గెలవాలి తప్ప మీ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి స్వతంత్ర సంస్థ అయినటువంటి ఎన్నికల కమిషన్ పై బురదజల్లే ప్రయత్నం మానుకోవాలని, నీ దగ్గర ఎటువంటి ఆధారాలున్నా ఎన్నికల కమిషనర్ బేషరతుగా వచ్చి ఇవ్వాలని చెప్పినా కూడా ఇవ్వకపోవడం బురదలి జల్లి పారిపోవడం నీకు తగదు అని అన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి కృషిచేద్దాం

– ఆదిత్య విద్యార్థులచే ప్లాస్టిక్ ఫ్రీ క్యాంపెయిన్




**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలోని చంద్రమాకుల పల్లె గ్రామంలో ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం ప్లాస్టిక్ ఫ్రీ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి ప్లాస్టిక్ వాడకాన్ని మానుకోవాలనిఅవగాహన కల్పించారు. "ప్లాస్టిక్‌కు నో – పర్యావరణానికి యస్", "శుభ్రగ్రామం–ఆరోగ్యభవిష్యత్తు" వంటి నినాదాలతో ప్రజల్లో చైతన్యం పెంచారు. తరువాత విద్యార్థులు గ్రామంలో చెల్లాచెదురుగా ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు,విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కలిసి ప్లాస్టిక్ రహిత జీవన విధానాన్ని అనుసరిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగా రెడ్డి,ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాయుడు పాల్గొని విద్యార్థుల సేవా కార్యక్రమాన్ని అభినందించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి వై.అరుణ్ కుమార్ రెడ్డి,ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగేహానులనువివరిస్తూ,పర్యావరణహితప్రత్యామ్నాయాలను ఉపయోగించమనిసూచించారు. గ్రామపెద్దలుప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందించి,ప్లాస్టిక్ రహిత గ్రామంగా మారేందుకు సహకరించేందుకు మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకుడు బి.దర్శన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రేషన్ షాప్ తనిఖీ చేసిన తహశీల్దార్



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని సోంపాలెం రేషన్ షాపును బుధవారం జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆదేశాల మేరకు తాసిల్దార్ ప్రదీప్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ షాప్ ద్వారా పేదలకు ప్రభుత్వం అందించే రేషన్ బియ్యం, ఇతర సరుకుల పంపిణీలో ఎలాంటి అక్రమాలు జరగకుండా,రేషన్ షాపులలో సరుకుల నిల్వలు, పంపిణీ రికార్డులు, కార్డుదారులకు సరుకులు సరైన మోతాదులో అందుతున్నాయా లేదా, షాపు సమయపాలన వంటి విషయాలను పరిశీలించామని తెలిపారు. తనిఖీల్లో ఏవైనా అవకతవకలు జరిగితే,సంబంధిత డీలర్లపై చర్యలు తీసుకుంటామని, అవసరమైతే, సస్పెన్షన్ లేదా లైసెన్స్ రద్దు వంటి చర్యలు కూడా చేపడతామని తెలిపారు. తహశీల్దార్ వెంట వీఆర్వో రజిత, రేషన్ డీలర్ వేమ నారాయణ తదితరులు ఉన్నారు.

# ఆదర్శ బాలికల పాఠశాల వసతి గృహాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** మండలంలోని ఆదర్శ బాలికల పాఠశాల వసతి గృహాన్ని మండల ఎంపీడీవో కృష్ణవేణి తనిఖీ చేశారు. ఇందులో భాగం విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఎంపీడీవో కృష్ణవేణిని విద్యార్థులు ఉపయోగించే శానిటరీ నెప్ కిన్స్ మిషన్ (ఇన్సినేటర్)అడగగా వెంటనేస్పందించిన ఎంపీడీవో విద్యార్థినీల యొక్క అవసరం మేరకు తక్షణం ఆదర్శ బాలికల వసతుగృహానికిన నెప్ క్లీన్ పరికరాన్ని (ఇన్సినేటర్)ను ప్రిన్సిపాల్శ్రీనివాసులు నాయక్,వార్డెన్ రెడ్డి లక్ష్మికి,ఎంఈఓ రెడ్డి శేఖర్ చేతుల మీదుగాఅందజేశారు. విద్యార్థినిలుపరిశుభ్రతకు,శానిటరీవ్యర్థాలను పారివేయడం కొరకు భరోసా కల్పించడం,వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలోఆదర్శ పాఠశాల విద్యార్థినిలు,ఎంఈఓ రెడ్డి శేఖర్,హౌసింగ్ ఏఈ లావణ్య,ప్రిన్సిపాల్శ్రీనివాసులు నాయక్,వార్డెన్ రెడ్డి లక్ష్మి పాల్గొన్నారు. అడిగిన వెంటనే సానిటరీ నాప్కిన్ ఇన్సినేటరును విద్యార్థినిలకు అందజేసిన ఎంపీడీవో కృష్ణవేణికి ప్రిన్సిపాల్ శ్రీనివాసులు నాయక్ కృతజ్ఞతలు తెలియజేశారు.



